# సంపద సృష్టి అంటే పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు

# తగ్గించడమేనా?

- సంపద సృష్టి అంటే రైతుల కడుపుల కొట్టడమేనా?
- రాయలసీమ ప్రాంత రైతులు బతకకూడదా? ఈ ప్రాంత రైతులు వలసలు వెళ్లాలా
- ఎన్ని లెక్కలు చెప్పినా చంద్రబాబులో మార్పు రాకపోవడం శోచనీయం
- వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం ఫిబ్రవరి 26 నవభూమి** సంపద సృష్టి అంటే పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించడమేనా?. సంపద సృష్టి అంటే రైతుల కడుపుల కొట్టడమేనా? అని వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హంద్రినీవా కాలువను రైతులకు ఉపయోగకరంగా కాకుండా నామమాత్రపు ప్రాజెక్ట్‌గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. 40టిఎంసిల హంద్రినివా ప్రాజెక్ట్‌ను గతంలో చంద్రబాబు 5 టిఎంసిల తాగునీటి ప్రాజెక్ట్‌గా మార్చిన సంగతి అందరికీ తెలుసు. ఆ తర్వాత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తిరిగి 40 టిఎంసిల ప్రాజెక్ట్‌గా మార్చి...తొలిదశ పనులు పూర్తి చేసి రెండోదశలోనూ 70 శాతం పనులు పూర్తయిన తర్వాత మరణించారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు తక్కిన పనులను పూర్తి చేశాయి.అయితే హంద్రినివా కాలువ గుండా 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉండగా గత ప్రభుత్వాలన్ని ఆయకట్టు నిర్మాణాలపై శ్రద్ధ వహించలేదు. ఆయకట్టు పనులు పూర్తయ్యేలోగా అన్ని చెరువులను నింపుదామనే ఆలోచనతో ప్రభుత్వాలు ముందుకెళ్లాయి. ఈ క్రమంలో నీటి అవసరాలు పెరుగుతూ వచ్చాయి. దీంతో జగనన్న 40 టిఎంసిల హంద్రినివాను 63 టిఎంసిలకు పెంచుతూ కాలువ వెడల్పు పనులు చేపడుతూ వచ్చారు. అయినా పెరిగిన డిమాండ్‌తో చివరి ఆయకట్టు పాంతాలైన కడప, చిత్తూరు జిల్లాలకు నీళ్లు తీసుకెళ్లడం కష్టమని భావించి 2020లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక జిఒ ఇచ్చారు. శ్రీశైలం నుంచి గండికోట వరకు అక్కడి నుంచి గాలేరు%-%నగరి సుజల స్రవంతి స్కీం ద్వారా 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. కడప జిల్లా నుంచి రాయచోటి నియోజకవర్గం మీదుగా పుంగనూరు బ్రాంచ్ కాలువకు, నివా బ్రాంచ్ కాలువకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను దాదాపు 3500 కోట్లతో తీసుకొచ్చారు. దాదాపు 1500 కోట్లు పనులు కూడా పూర్తయ్యాయి. తక్కిన పనులు పూర్తయితే చిత్తూరు జిల్లాకు, కడప జిల్లాలోని రాయచోటి ప్రాంతానికి 20 టిఎంసిలు నేరుగా వస్తాయి. అంటే మొత్తంమీద 40 టిఎంసిల నుంచి 83 టిఎంసిలకు పెంచి రాయలసీమ ప్రాంతంలో రైతులు చల్లగా ఉంటూ పంటలు పెట్టుకోవాలనే మంచి ఆలోచనతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులేశారు... అన్నం పెట్టిన జగనన్నను కాదని పరమాన్నం పెడతాడనే ఆశతో చంద్రబాబుకు ఓట్లు వేసిన జనానికి... చంద్రబాబు వచ్చిన రోజు నుంచి సంపద సృష్టిస్తా...సంపద సృష్టిస్తా ఆతర్వాతనే పథకాలు ఇస్తానంటూ చెబుతున్నాడు. సంపద సృష్టించడం అంటే పోలవరం ప్రాజెక్ట్ ఎత్తును తగ్గించడం కాదు. ఈ ప్రాజెక్ట్ ఆర్అండ్ఆర్ కింద బాధితులకు నష్టపరిహారం ఇప్పించేందుకు చేతులు రాక 150 నుంచి 140 అడుగులకు తగ్గించారు. ఇదే అంశంలో గత ప్రభుత్వంపై కేంద్రం ఎంత ఒత్తిళ్లు చేసినా జగన్‌మోహన్‌రెడ్డి ఒప్పుకోలేదు. ఈరోజు డ్యాం 10 అడుగులు తగ్గించడం ద్వారా దాదాపు 80 టిఎంసిల నీళ్లు నష్టపోతున్నాం. ఉత్తరాంధ్ర, ఇటు రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్నారు. హంద్రినివా ఆయకట్టుకు కూడా దాదాపు 43 టిఎంసిల నీటిని నష్టపరిచారు.ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గంలో ఉన్న పిఎబిఆర్ డ్యాం భూసేకరణకు డబ్బులివ్వండి. 11 టిఎంసిల నీళ్లు నిల్వ ఉంచడానికి పనులు ప్రారంభించండి. పయ్యావుల కేశవ్..మీరు మంత్రిగా ఉన్న సమయంలో ఈ పని చేయించలేకపోతే మీరు రాజకీయాలకు స్వస్తి పలకడం మేలు. జగన్ హయాంలో చిత్రావతి ఆర్అండ్ఆర్‌కు సంపూర్ణంగా నిధులు ఇచ్చారు. గండికోటకు స్పెషల్ ప్యాకేజీ ఇచ్చారు. ఎన్ని లెక్కలు చెప్పినా చంద్రబాబులో మార్పు రాకపోవడం శోచనీయం. చిత్తశుద్ధితో పని చేయండి. మేము సంపూర్ణంగా సహకరిస్తాం. అఖిలపక్షం నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నాం..







నవభూమి
జిల్లా అనుబంధం
27 ఫిబ్రవరి,2025 గురువారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in

## టీడీఆర్ హబ్ ప్రవేశాలపై

# గందరగోళం

**విశాఖపట్నం, నవభూమి :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన ట్రాన్స్ డిసిప్లినరీ రీసెర్చ్ (టీడీఆర్) హబ్‌లో ప్రవేశాలపై గందరగోళం నెలకొంది. హబ్‌లో ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు డిపార్టుమెంట్‌ల వారీగా ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు, వైవా నిర్వహించాల్సిందిగా గతంలో అధికారులు ఆదేశాలు జారీచేశారు. అయితే, ఆ ప్రవేశాలపై అనేక ఆరోపణలు ఉన్న నేపథ్యంలో విచారణ చేపట్టాలంటూ కొందరు ప్రభుత్వ పెద్దలకు ఫిర్యాదు చేయడంతో... పరీక్షలు, వైవా నిలిపివేయాల్సిందిగా గత నెలాఖరులో ఉన్నత విద్యా శాఖ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. టీడీఆర్ హబ్ వివరాలను సమర్పించాల్సిందిగా కోరడం జరిగింది. దీంతో ప్రవేశాల ప్రక్రియలో లోటుపాట్లన్నీ బయటకు వస్తాయని అంతా భావించారు. అయితే, నిలిపివేసిన ప్రక్రియను మళ్లీ ప్రారంభించాలంటూ నాలుగు రోజుల కిందట ఏయూ అధికారులకు ఉన్నత విద్యా శాఖ అధికారుల నుంచి మౌఖిక ఆదేశాలు అందాయి. నాలుగు వారాల వ్యవధిలోనే భిన్నమైన ఆదేశాలు ఇవ్వడానికి కారణాలేమిటో ఎవరికీ అంతుబట్టడం లేదు. టీడీఆర్ హబ్ ప్రవేశాలపై వచ్చినన్ని ఆరోపణలు వర్సిటీలో మరో విభాగంపై రాలేదు. వర్సిటీలోని విభాగాలతో సంబంధం లేకుండా వందలాది మందికి హబ్‌లో అడ్డగోలుగా పీహెచ్‌డీ ప్రవేశాలు కల్పించారంటూ అప్పట్లో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. ఇందులో అప్పటి ఉన్నతాధికారికి సన్నిహితుడొకరు కీలకంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి విచారణకు ఆదేశించిన ఉన్నత విద్యా శాఖ నివేదిక వచ్చిన తరువాతే తదుపరి నిర్ణయం తీసుకోవాల్సింది. కానీ అందుకు విరుద్ధంగా ఆదేశాలు ఇవ్వడంపై ప్రొఫెసర్లు ఆశ్చర్యపోతున్నారు. భిన్నమైన ఆదేశాలతో వర్సిటీ అధికారులతోపాటు ప్రవేశాలు పొందిన అభ్యర్థులు, ఆయా విభాగాధిపతులు అయోమయానికి గురవుతున్నారు.విభాగాలకు కేటాయించే అవకాశం ఉన్నత విద్యా శాఖ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం ఏపీఆర్‌సెట్ ద్వారా ప్రవేశాలు పొందిన 685 మందికి తదుపరి దశను ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. వీరందరినీ ఆయా విభాగాలకు కేటాయించనున్నారు. వీరికి కేటాయించిన గైడ్ల అర్హతను పరిశీలించి అర్హులైతే కొనసాగించనున్నారు. అనర్హులు ఉంటే వారిని తొలగించి విభాగాధిపతి ఆధ్వర్యంలో కొత్త గైడ్లను కేటాయిస్తారు. అనంతరం ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు, వైవా నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రక్రియను ప్రారంభించినట్టు అధికారులు చెబుతున్నారు. ఆర్‌సెట్ ద్వారా ప్రవేశాలు పొందని వారి విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. కొత్త వీసీ బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఉన్నత విద్యా శాఖ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టనున్నట్టు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ధనుంజయరావు వెల్లడించారు.



## శ్రీరామవరం శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు

### స్వామివారి దర్శించుకున్న తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షుడు మోతుకూరి నాని బాబు



**దెందులూరు ఫిబ్రవరి 26** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా దెందులూరు మండలంలోని పలు శివాలయాల్లో తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని శ్రీరామవరం గ్రామంలోని చెరువుగట్టు పక్కన ఉన్న శివాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రముఖులు మోతుకూరి లక్ష్మణరావు నియోజకవర్గ తెలుగు అధ్యక్షులు దెందులూరు మండలం మాజీ వైఎస్ ఎంపిపి మోత్కూరి నాని బాబు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రముఖులు కామిరెడ్డి దత్తు . పలువురు ప్రముఖులు శివుడి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## చల్ల చింతలపూడిలో అత్యంత ఘనంగా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారి ఉత్సవాలు ప్రారంభం

### ప్రారంభించిన శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు



దెందులూరు ఫిబ్రవరి 26 చిన్న కాశీగా మోట్ట గ్రామాల్లో పేరుపొందిన అత్యంత ప్రాచీనమైన ప్రసిద్ధి చెందిన దెందులూరు మండలం చల్ల చింతలపూడి లోని శివాలయంలో శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను శివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా కనుల పండుగగా ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుండి వందలాది మంది భక్తులు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు శివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా కనులు పండుగ నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలక్కుండా ముందస్తు జాగ్రత్త గా ఆలయం వద్ద మెడికల్ క్యాంబును సైతం చల్ల చింతలపూడి శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు





### అత్యంత వైభవంగా

# బలివే రామస్వామి ఉత్సవాలు

- ◆ స్వామివారిని దర్శించుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రాధమ్మ దంపతులు
- ◆ స్వయంగా ప్రసాదం అల్పాహారం అందిస్తున్న ఎమ్మెల్యే చింతమనేని
- ◆ స్వామివారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు





**దెందులూరు ఫిబ్రవరి 26** రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన ముసునూరు మండలం బలివే గ్రామంలో ఉన్న బలే రామస్వామి ఉత్సవాలు శివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా కనులు పండుగ ప్రారంభమయ్యాయి. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ రాధమ్మ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. మహా శివరాత్రి సందర్భంగా బలివే శైవ క్షేత్రానికి తరలి వస్తున్న వేలాది భక్తులు – భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ అధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు – తెల్లవారుజాము నుంచే బలివే లో పర్యటిస్తూ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ – అన్న ప్రసాదాల పంపిణీ తో పాటు చిన్నారులకు, వృద్దులకు పాలు పంపిణీ – భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలు వడ్డించటంతో పాటు క్యూ లైన్లు వద్ద రద్దీ లేకుండా స్వయంగా పర్యవేక్షించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పోలీసులు ఆలయ కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకొని భక్తులు గల ఇబ్బందులు లేకుండా పాలు మజ్జిగ ప్యాకెట్లు అల్పాహారం పులిహార భోజనార్పాట్లు



సంప్రదాయాలకు అనుగుణంగా అన్ని దగ్గరుండి పర్యవేక్షించిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ బలివే రామస్వామిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు కిటకిటలాడిన బలివే దాంతోపాటు విజయరాయి ముసునూరు వరకు పెద్ద ఎత్తున భక్తులతో కిటకిటలాడింది. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిలను దర్శించుకున్నారు

### శ్రీకామాక్షి దేవి సమేత శ్రీ ఉదయకాళేశ్వర స్వామి దేవస్థానంలో

# వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

- ◆ మహాశివరాత్రి సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేకపూజలు
- ◆ మహాశివరాత్రి సందర్భంగా భారీ అన్నదానం



**నెల్లూరు,ఫిబ్రవరి 26,(నవభూమి)::**నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కాకుపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీకామాక్షి దేవి సమేత శ్రీ ఉదయకాళేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ధర్మకర్త కుంచనపల్లి వెంకటరత్నం ఆధ్వర్యంలో శ్రీ స్వామివారి సుప్రభాత సేవ,విగ్నేశ్వర స్వామి పూజ,పున్యాహ వచన,మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమ పూజ, అలంకరణ పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కాకుపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీకామాక్షి దేవి సమేత శ్రీ ఉదయకాళేశ్వర స్వామి దేవస్థానంలో గత 15 సంవత్సరాలు నుంచి మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.మహాశివరాత్రి





సందర్భంగా సుమారు 3000 మందికి భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నవీన్,రాము,రాజశేఖర్,నరేంద్ర, అరవింద్,వంశీ,సూర్యం,మస్తాన్,స్థానిక కాకుపల్లి గ్రామం యువత,స్థానిక గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# కాశీలోని శివలింగాన్ని దర్శించుకున్న వైసిపి జిల్లా ముఖ్య నాయకులు డివిఆర్‌కే చౌదరి



**దెందులూరు ఫిబ్రవరి 26** శివరాత్రి పర్వదిన సందర్భంగా దెందులూరు మండలం పోతునూరు గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వి.ఆర్ కే చౌదరి శివరాత్రి పర్వదినం సందర్భంగా కుంభమేళలో పాల్గొని అనంతరం కాశీలోని ఆ పరమశివుని నేరుగా తాకి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో ఆరోగ్యంగా ఉండాలని ఆ పరమశివుని శివరాత్రి రోజున ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప అదృష్టం దొరకని ఆ పరమశివుని శివరాత్రి రోజున కాశీలో స్వయంగా దర్శించుకుని పూజలు చేయడం ఎంతో అదృష్టమని డివిఆర్ కే చౌదరి తెలిపారు

# గాలాయి గూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



**దెందులూరు ఫిబ్రవరి 26** శివరాత్రి సందర్భంగా దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణంలో ఉన్న శ్రీ నాగ భీమ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో మణికంఠ కన్స్ట్రక్షన్స్ అధినేత గంటా కోటేశ్వరరావు అచ్చమ్మ. గంటా సుబ్బారావు. రాజ్యలక్ష్మి దంపతులు అన్నదమ్ములు ఇద్దరు కలిసి సతి సమేతంగా శివరాత్రి సందర్భంగా శ్రీ నాగభీమలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించారు

# ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

## స్వామివారి దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**దెందులూరు ఫిబ్రవరి 26** శివరాత్రి సందర్భంగా చల్ల చింతలపూడి శివాలయంలో శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చంద్రాభట్ల వరప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను ప్రారంభించారు



## పిఆర్ మిత్రమండలి సభ్యులందరూ కలిసి పలు సేవా కార్యక్రమాలు

# నిర్వహించడం అభినందనీయం

- తెలుగుదేశం పార్టీ నేత మేఘననాథ్ సింగ్
- పిఆర్ మిత్రమండలి ఆధ్వర్యంలో అన్నదానం







**నెల్లూరు,ఫిబ్రవరి 26, (నవభూమి)::**చెడు అలవాట్లకు దరిచిరనివ్వకుండా.. సరైన మార్గంలో పిఆర్ మిత్రమండలి సభ్యులందరూ కలసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. నేటి యువతకు సరైన మార్గంలో నడుచుకునే విధంగా పిఆర్ మిత్రమండలి సభ్యులు నిర్వహించే పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమని.. తెలుగుదేశం పార్టీ నేత మేఘనాథ్ సింగ్ పేర్కొన్నారు.పిఆర్ మిత్రమండలి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డు సెంటర్ ప్రాంతంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నేత మేఘనాథ్ సింగ్,సురేంద్ర నాయుడు పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేఘనాథ్ సింగ్,సురేంద్ర నాయుడులకి పిఆర్ మిత్ర మండలి సభ్యులందరూ కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేత మేఘనాథ్ సింగ్ మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి.. ఆకలి తీర్చాలని ఉద్దేశంతో పిఆర్ మిత్రమండలి సభ్యులందరూ కలిసి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి.. నేటి యువతకు పిఆర్ మిత్ర మండలి సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.పిఆర్ మిత్రమండలి సభ్యులు నిర్వహించే సేవా కార్యక్రమాలలో తన వంతు సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు.పి ఆర్ మిత్రమండలి సభ్యుడు ప్రవీణ్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మిత్రమండలి సభ్యులందరూ కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.మహాశివరాత్రి సందర్భంగా సురేంద్ర నాయుడు సహకారంతో నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్ సెంటర్ ప్రాంతంలో సుమారు 500 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ప్రతి రెండు నెలలకు ఒకసారి పేదల నివసించే ప్రాంతాలలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటామన్నారు.పలు సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతిఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా,అనిల్, తరుణ్,వేణు,వినోద్,సూర్య,పిఆర్ మిత్రమండలి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళకు అండగా ఎమ్మెల్యే దగ్గుపాటి

- వ్యాపారం చేసుకుంటాను తోపుబండి ఇవ్వాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి
- మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యేని కలిసిన సుజాత
- మాట ఇచ్చిన నెల రోజుల్లోనే తోపుడుబండి అందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఎమ్మెల్యే దగ్గుపాటి సహకారం మరువలేనన్న సుజాత

**అనంతపురం ఫిబ్రవరి 26 నవభూమి** పేదరికంలో ఉన్నాను.. తోపుడుబండి అద్దెకు తీసుకుని చిరు వ్యాపారం చేసుకుంటున్నానని..నాకు సాయం చేయండని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను కోరిన మహిళకు సొంత ఖర్చులతో తోపుడు బండి అందించారు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. గతనెల 21న అశోక్ నగర్ లో దగ్గుపాటి మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. అశోక్ నగర్ కి చెందిన సుజాత ఆమె భర్త నాగభూణం ఎమ్మెల్యేని కలిశారు. తాము పేదిరికంలో ఉన్నామని.. బాడుగబండి వలన భారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సొంతంగా బండి ఉంటే..వ్యాపారం చేసుకుంటామని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. నా సొంత ఖర్చులతో బండి ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రుణ సౌకర్యం కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆ మహిళకు శివరాత్రి రోజున తోపుడుబండిని అందించారు. అర్బన్ కార్యాలయానికి ఆ మహిళను పిలిపించి..ఎమ్మెల్యే టీడీపీ నాయకులతో కలిసి బండి అందజేశారు. కొత్త బండి చూసిన సుజాత సంతోషంతో ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. కష్టం ఉందంటే ప్రభుత్వం సంబంధం లేకుండా ఆదుకునే ఎమ్మెల్యేని ఇప్పుడే చూస్తున్నానని ఆమె అన్నారు. త్వరలోనే రుణ సౌకర్యం కూడా కల్పిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూజతకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మణికంఠ బాబు, ఉప్పర నారాయణ స్వామి, గురు, సైపుద్దిన్, మనోహర్, కట్టుబడి బాబాజీ, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.



# నియోజవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు

## లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఆహార పానీయాల పంపిణీ

## బలివేలో జనసేన ఆధ్వర్యంలో ఆహార పానీయాల పంపిణీ




**దెందులూరు ఫిబ్రవరి 26** జనసేన పార్టీ దెందులూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతులు శివరాత్రి సందర్భంగా బలివేకి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు .ఆహార పానీయాలు. ప్రసాదం అందించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లిబలివే శ్రీ రామలింగేశ్వరస్వామిలి వారి దర్శనానికి వచ్చే భక్తులకు దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున ఆహార,పానీయాలు పంపిణీ చేశారు. దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు,కార్యకర్తలు మరియు వీరమహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కొటారు ఆదిశేషు లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో త్రాగునీరు. మజ్జిగ పౌష్టికాహారం అందిస్తూ సహాయ శిబిరాన్ని నిర్వహించారు.

# అనంతపురం జేఎన్టీయూ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తా

## జేఎన్టీయూ నూతన వీసితో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం ఫిబ్రవరి 26 నవభూమి** అనంతపురం జేఎన్టీయూ అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జేఎన్టీయూ వీసీగా నియమితులైన సుదర్శనరావు ఎమ్మెల్యే దగ్గుపాటితో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిసి పలు అంశాలపై చర్చించారు. అనంతపురం జేఎన్టీయూకి ఎంతో చరిత్ర ఉందని ఇక్కడ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు వచ్చి విద్యనభ్యసిస్తుంటారని ఎమ్మెల్యే ఇక్కడ విద్యార్థులకు తగిన సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నూతన కోర్సులు తీసుకురావడంతో పాటు ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థి ఉద్యోగంతోనో లేక ఒక ఎంటర్ ప్రెన్యూర్ గా వెళ్లాలని అన్నారు. గత ఐదేళ్లలో యూనివర్శిటీలు రాజకీయాలకు వేదికగా మారాయని ఈప్రభుత్వంలో అలాంటి వాటికి అవకాశం లేదన్నారు. అసలు యూనివర్శిటీల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని ఏదైనా సరే పూర్తి పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ విషయంలో మా వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.



## రామలింగేశ్వర స్వామి ఆలయంలో

# ఎమ్మెల్యే బీవీ ప్రత్యేక పూజలు





**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 26 (నవభూమి):** మహా శివరాత్రి సందర్భంగా బుధవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో గురుజాల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలోని శివలింగానికి అభిషేకాలు చేశారు. ఈ మేరకు ఆలయంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, పాల్గొని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ గారు మాట్లాడుతూ.. కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయంలో మరిన్ని సదుపాయాలు కల్పించాల్సి ఉందని, వాటికి సంబంధించిన అభివృద్ధి పనులు జరిగేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ముందుగా ఆలయ అధికారులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి స్వాగతం పలికి, సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నందవరం తహసిల్దార్ శ్రీనివాసులు, డిఎస్పి ఉపేంద్ర బాబు, టీడీపి నాయకులు, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మగతిఈరన్న గౌడ్,గురురాజ్ దేశాయ్, రైస్ మిల్ నారాయణరెడ్డి, నాగరాజు గౌడు, ఖాసీమ్ వల్లి,గోపాల్, గ్రామస్తులు,కార్యకర్తలు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**గుడివాడ -నవభూమి:-** స్వేచ్ఛాయుత, పారదర్శక, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధం చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి గుడివాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయ ఆవరణలో యేర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని బుధవారం ఉదయం కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ నెల 27 గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉన్న నేపథ్యంలో పోలింగ్ విధులు నిర్వహించడానికి కేటాయించిన సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. గుడివాడ రెవిన్యూ డివిజన్ పరిధిలో 18,440 మంది ఓటర్లు నమోదై ఉన్నారన్నారు.పోలింగ్ ఉదయం ఎనిమిది గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వహిస్తామన్నారు. డివిజన్ పరిధిలోని మండలాలను మూడు సెక్టార్లుగా విభజించి 23 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. వీటిలో గుడివాడ మండలంలో 10 పోలింగ్ స్టేషన్లు, గుడ్లవల్లేరు మండలంలో రెండు, గన్నవరం మండలంలో నాలుగు, బాపులపాడు మండలంలో మూడు,ఉంగుటూరులో రెండు పోలింగ్, పెదపారుపూడి, నందివాడలో ఒక పోలింగ్ స్టేషన్ ఉన్నాయన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సామగ్రి పంపిణీకి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లో నాలుగు ప్రత్యేక కౌంటర్లు, ఏర్పాటు చేసి పోలింగ్ సిబ్బందికి యెటువంటి ఇబ్బందులు కలగకుండా సామగ్రిని పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించామన్నారు.ఎన్నికల సిబ్బంది సామగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వాహనాల్లో వెళ్లే విధంగా చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు.కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం ఉన్నారు.







# రోడ్ పక్కన ఆక్రమణలపై చర్యలేవి...?

◆ గుడివాడ పట్టణంలో విచ్చలవిడిగా పెరిగిన ట్రాఫిక్ పై అధికారుల చర్యలేవి..?

◆ గుడివాడ పురపాలక సంఘం ఆక్రమణ లపై చర్యలేవి..?







**గుడివాడ పట్టణం27 :-** గుడివాడ అధికారుల పని తీరుపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..పురపాలక సంఘం అధికారులు వ్యాపారులకు అమ్ముడుపోయారని విమర్శలు గుప్పుమంటున్నాయి.. 2024 ఎన్నికల అనంతరం కూటమి నాయకులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడను ఓ సుందర నగరం గా చేసేందుకు అడుగులు వేస్తుంటే అధికారులు మాత్రం ఎమ్మెల్యే ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు..చిరు వ్యాపారులే కదా అనుకుంటే..!! వారు నెమ్మది గా మెయిన్ రోడ్డును ఆక్రమించేస్తున్నారు.ట్రాఫిక్ నియంత్రణకు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ వారు లెటర్ ఇచ్చి రోజులు గడుస్తున్నా చర్యలు మాత్రం కనపడటం లేదు..ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి గుడివాడ పురపాలక శాఖ సహకరించకపోవడం వల్లే ఈ విధమైన పరిస్థితులు ఎదుర్కుంటున్నామని వెల్లడిస్తున్నారు..ఎప్పటికప్పుడు.. గుడివాడ పట్టణానికి ఓ సమర్ధవంతమైన కమీషనర్ వచ్చి గుడివాడ యొక్క ముఖ చిత్రం మార్చేస్తారని ఎదురు చూస్తున్న ప్రతిసారీ మొక్కుబడిగా విధులు నిర్వహించి సాయంత్రానికి గూటికి చేరే వారే అవుతున్నారు..గుడివాడ అభివృద్ధిలో భాగంగా ఫ్లై-ఓవర్ నిర్మాణం జరుగుతోంది.. బారీ వాహనాలు అన్నీ పట్టణంలో నుండి వెళ్ళాల్సిన పరిస్థితి..లిఈ ఇరుకైన రోడ్ల మీద ప్రయాణం ప్రమాదాలకు దారి తీస్తోంది...గుడివాడ టౌన్ వ్యాసార్ధం 2 నుండి 3 కిలో మీటర్లు ఉంది ... ఈ చిన్న పట్టణంలో ఆక్రమణలు అరికట్టలేని అధికారులు ఎందుకు అని..?? ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. గుడివాడ పట్టణంలో ఏ షాపింగ్ మాల్, వ్యాపారుల వ్యాపారానికి పార్కింగ్ ఉంది..?? పార్కింగ్ లేని వ్యాపారులకు అనుమతులు ఇచ్చిందెవరూ..??కొందరు వ్యాపారులు రోడ్ల మీద వ్యాపార స్వార్ధనికి పోల్స్ నిర్మించి లైటింగ్స్ ఏర్పాట్లు చేస్తున్నారు.. గుడివాడ పట్టణంలో ఇటీవల బారీ వాహనాల వల్ల నలుగురు ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి... గుడివాడ పట్టణ ప్రజలు అందరూ ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంతో ఈ ప్రమాదాలు జరిగాయి అని అనుకుంటున్నారు..!! కానీ, రోడ్డు పక్కన విచ్చలవిడిగా ఆక్రమణలు గుర్రై వాహనాలు రోడ్ల మీద పార్కింగ్ చేయడం కూడా ఓ కారణమే..గుడివాడ పట్టణం లోనే అనేకమైన ఆక్రమణలు తోపుడు బండ్లు..కార్ స్టాండ్లు..ఆటో స్టాండ్లు..మినీ వ్యాన్లు స్టాండ్లు. రోడ్ సైడ్ ఐరన్ స్టోర్..గుడివాడ పట్టణాన్ని కమ్మేస్తూ అనేకమైన ఆక్రమణలు ప్రోత్సహిస్తున్నారు..పట్టణం బయట వుండలిసిన స్టాండ్లు ప్రధానమైన రోడ్ల పక్కన ఉన్న పట్టించుకోని పరిస్థితి..ప్రజలు చెల్లించిన పన్నులు జీతాలు తీసుకుంటూ.. నామమాత్రంగా విధులు నిర్వహించడం పై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి.. అధికారులు ఇలాగే ఉంటే ఇంకో 20ఏళ్ళు అయినా గుడివాడ అభివృద్ధి జరగదని రాజకీయ మేధావులు విమర్శలు గుప్పిస్తున్నారు..అభివృద్ధి జరగాలంటే మార్పు రావాలి..రోడ్డు కి తోపుడు బండ్లకి అడుగు దూరం కూడా లేకపోవడం గమనార్హం..ఉన్నత అధికారులు రోడ్ సైడ్ ఆక్రమణలు, పార్కింగ్ సదుపాయం లేని వ్యాపారులు అనుమతులు దృష్టి సారించి గుడివాడ అభివృద్ధికి పునాది కోరుకుంటున్నారు.

## గొల్లవెల్లి ఏఎస్ఆర్ వాలీబాల్ అసోసియేషన్‌కి 50 విరాళం



**ఉప్పలగుప్తం (నవభూమి)** మహాశివరాత్రి పర్వదిన ఉత్సవాల సందర్భంగా గొల్లవెల్లి జిల్లా పరిషత్ పాఠశాల నందు అరిగేల శ్రీ రంగయ్య వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీ నారాయణకి ఉప్పలగుప్తం గ్రామానికి చెందిన జన సైనికుడు నాగులపల్లి పాపయ్య రాజు అసోసియేషన్ కి 50,000 విరాళం ప్రకటించారు అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ పాపయ్య రాజు కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ కార్యదర్శి చిక్కం భీముడు, రైతు నాయకులు పెమ్మిరెడ్డి సత్యనారాయణ, చిక్కం ఉమేష్, ఆకేటి పెద్ద, చిక్కం కాసు, కోడి శివ, సలాది గణపతి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ పరుశురామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

### మహాశివరాత్రి సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక పూజలు

### మహాశివరాత్రి సందర్భంగా భారీ అన్నదానం

**నెల్లూరు,ఫిబ్రవరి 26,(నవభూమి)::**కోవూరు నియోజకవర్గం పరిధిలోని పెద్ద పడుగుపాడు గ్రామంలో హైవే దగ్గర వెలసి ఉన్న శ్రీ పరుశురామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం భక్తి బృందం సభ్యులు మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం పరిధిలోని పెద్దపడుగు పాడు గ్రామంలో హైవే దగ్గర వెలసి ఉన్న శ్రీ పరుశు రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని.. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించామన్నారు.మహాశివరాత్రి సందర్భంగా సుమారు 3000 మందికి భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం భక్తి బృందం సభ్యులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.





## పంచలోహాల తలుపులు విరాళంగా అందజేసిన భక్తులు

### మోద కొండమ్మ అమ్మవారికి 40 వేల రూపాయలు విలువ చేసే పంచలోహాల తలుపులు



**మాడుగుల ఫిబ్రవరి 26 నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత గ్రామ ఇలవేల్పు అయినటువంటి శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు పంచ లోహాల తలుపులు విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన భక్తులు గోకాడ గంగరాజు , కొండలరావు ఒక పంచ లోహా తలుపు ను , గ్రామానికి చెందిన భక్తులు అప్పాన వరాహ మూర్తి కుమారులు రమణ బాబు , చిన్నం నాయుడు , చేతి నాయుడు కలిపి మరొక తలుపు ను చేయించి బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకి అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ ముమ్మిన రమణ బాబు , పడాల అప్పల నాయుడు , మజ్జి మహేష్ ,రాయపురెడ్డి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్... మహా టెన్షన్

**విశాఖపట్నం-నవభూమి** కేంద్ర ప్రభుత్వం ఏటా నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో ఈసారి జీవీఎంసీ ప్రదర్శనపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది పరిశుభ్రత నగరాల్లో నాలుగో ర్యాంకు దక్కించుకున్న జీవీఎంసీ...ఈ ఏడాది ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడం కష్టమేనని అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వచ్చే నెల మొదటి వారంలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం నగరానికి రానున్నది. అందుకు అనుగుణంగా నగరంలో సన్నద్ధత కనిపించకపోవడంతో ర్యాంకుపై సందేహాలు నెలకొంటున్నాయి. రాష్ట్రంలో అతిపెద్ద మునిసిపల్ కార్పొరేషన్‌గా జీవీఎంసీకి గుర్తింపు ఉంది. అలాంటి కార్పొ రేషన్‌లో గత నెల 17 నుంచి కమిషనర్ పోస్టు ఖాళీగా ఉంది. కమిషనర్‌గా పనిచేసిన సంపత్‌కుమార్‌ను మునిసిపల్ శాఖ డైరెక్టర్‌గా బదిలీ చేసిన ప్రభుత్వం ఆయన స్థానంలో ఎవరినీ నియమించలేదు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్‌కు ఇన్‌చార్జి కమిషనర్ బాధ్యతలు అప్పగించింది. కలెక్టర్ తన బాధ్యతలతో నిత్యం బిజీగా ఉంటుండడంతో జీవీఎంసీ కార్యకలాపాలపై లోతుగా దృష్టిసారించేందుకు సమయం ఉండడం లేదు. కేవలం ముఖ్యమైన ఫైళ్లు మాత్రమే ఆయన చూస్తున్నారు.పూర్తిస్థాయి కమిషనర్ ఉన్నప్పుడు ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లేవారు. అక్కడ పారిశుధ్య నిర్వహణ తీరు, డ్రైనేజీలు, రోడ్ల పరిస్థితిని స్వయంగా పరిశీలించడంతోపాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకునేవారు. అలాగే పచ్చదనం, నగర సుందరీకరణ, గ్రీన్ బెల్ట్, పార్కుల నిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు వంటి విషయాల్లో అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీచేయడం, సూచనలు ఇవ్వడం చేసేవారు. అధికారులు మరుసటిరోజు ఆయా అంశాల్లో సాధించిన పురోగతిని కమిషనర్‌కు తిరిగి వివరించేవారు. దీనివల్ల నగరంలో సమస్యలు పరిష్కారం కావడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో పురోగతి కనిపించేది.కానీ గత 45 రోజులుగా పూర్తిస్థాయి కమిషనర్ లేకపోవడంతో క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ గాడితప్పింది. అధికారుల తనిఖీలు లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బందిలో నిర్లక్ష్యం చోటుచేసుకుంది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు పూర్తిగా మరుగునపడిపోయింది.

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు









**ఆత్మకూరు. ఫిబ్రవరి 26 నవభూమి** ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల్లో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు ముఖ్యంగా ఏఎస్పేట మండలంలోని చిరమన లో వెలసి ఉన్న శ్రీ శ్రీ చక్ర సమేత శ్రీ కామాక్షి దేవి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి నారసింహారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో స్వామి అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి కళ్యాణం నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కర్నాటి మధుసూదన్ రెడ్డి రామిరెడ్డి నరసింహారెడ్డి దంపతులు మహాశివరాత్రి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రకాల పండ్లతో గ్రామోత్సవం నిర్వహించారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**కోసిగి. ఫిబ్రవరి26 (నవభూమి)** కోసిగి మండలం పరిధిలోని దుద్ది గ్రామంలో బుధవారం నాడు గ్రామానికి చెందిన జోక్కుల నరసప్ప అనే వ్యక్తి పురుగుల మందుతాగి ఆత్మహత్య యత్నం కు పూనుకున్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చికిత్సా కై కోసిగి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్సా చేయించి మెరుగైన చికిత్స కై 108 లో ఆదోని ఆసుపత్రికి తరలించారు. మతిస్థిమితం లేకనే నరసప్ప పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం కు పూనుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# మహాశివరాత్రి పూజల్లో శివన్నారాయణ



**బాపట్ల – నవభూమి :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త నామన శివన్నారాయణ కర్లపాలెం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలందరిపై శివుని ఆశీస్సులు మెండుగా ఉండాలని సుఖ సంతోషాలతో జీవించాలని పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర, పిట్లవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా),ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు,బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ సభ్యురాలు అగిశెట్టి విజయ మాధురి,గుర్రపు శాల వెంకటేశ్వరమ్మ,జగ్గయ్య ఆగిశెట్టి శ్రీకాంత్,నాగమల్లేశ్వరి,నామన శ్యామ్ కుమార్,పి.సురేష్, ఇక్కుర్తి చక్రపాణి,కాటూరి రత్నకుమార్,షేక్ జహీర్ భాష,సిహెచ్ సత్యనారాయణ,సింగిరిశెట్టి సంజయ్ నాయుడు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతికి అవమానం

## డాక్టర్ పిసి సాయిబాబు

**బాపట్ల – నవభూమి :** ఢిల్లీలోని స్వాతంత్ర సమరయోధుల కాలనీలో ఆచార్య ఎన్.జి.రంగా బాపట్లకు చెందిన వివిఎల్ సుందరరావుల స్మారకాలు, సమాధులు ధ్వంసం అవ్వడం విచారకరం అని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు తెలిపారు.స్వాతంత్ర సమరయోధులకు, తెలుగువారికి జరిగిన అవమానంగా పరిగణించాలన్నారు.దేశం కోసం త్యాగాలు చేసిన నాయకులకు మనమిచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. వారి స్మారకాలను వెంటనే యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మించాలన్నారు. ఈ విషయంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకోవాలని కోరారు.

# కాశినాయన మండలంలో కిట కిటలాడిన శివాలయాలు

**కాశినాయన ఫిబ్రవరి 26 (నవభూమి)** బుదవారం మహా శివరాత్రి సందర్భంగా మండలంలో పలు శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. వరికుంట్ల , గంగణ పల్లి , నరసాపురం , కోడిగుడ్ల పాడు , చెన్నావరం , జ్యోతి క్షేత్రంలో ఉన్న శ్రీ కాశినాయన , శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయలలో తెల్ల వారుజామున నుంచే భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు . హర హర మహాదేవ శంభో శివ శంభో శంకర అంటు శివనామస్మరణతో ఆలయాలు మార్మోగయాయి . పలు శివాలయాల్లో భక్తులకు భోజన సౌకర్యం కల్పించారు.






# ఏఎస్ఆర్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు ఆనందరావు బండారు









**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి గ్రామంలో శ్రీ అరిగెల రంగయ్య జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానంద రావు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నికల పరిశీలకులు కర్రోతు బంగార్రాజు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు , మాజీ జడ్పీటిసి అసోసియేషన్ అధ్యక్షులుదేశంశెట్టి లక్ష్మీనారాయణ , రెడ్డి సుబ్రహ్మణ్యం , ఉప్పలగుప్తం మండల అరిగెల నానాజీ , జనసేన నాయకులు నల్లా శ్రీధర్ , అసోసియేషన్ ఉపాధ్యక్షులు మద్దింశెట్టి సురేష్, పీవీటీలు గొలకోటి ఫణింద్ర, జి సునీల్ ,సలాది నాగరాజు, చిక్కం ఉమేష్, గుత్తాల సుభాష్ చంద్రబోస్, గొల్లకోటి చిన్న , చీకట్ల ఏసుబాబు, కడలి శ్రీను,ఆకేటి పెద్ద మరియు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మూగజీవులకు దాహం..దాహం



**కోసిగి.ఫిబ్రవరి26(నవభూమి)** చలికాలం ముగిసింది ,వేసవికాలం మొదలైంది. అప్పుడే రోజు రోజుకు ఎండలు పెరిగి పోతూ వుతుండడంతో మూగజీవులకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయని చెప్పవచ్చు.కోసిగి తోపాటు మండలంలోని చాలా గ్రామాల్లో వేలాది వానరములు(కోతులు) జీవిస్తున్నాయి.ముఖ్యంగా కోసిగి గ్రామానికి ఆనుకొని ఉన్న తిమ్మప్ప కొండల్లో వందలాది కోతులు జీవనం చేస్తున్నాయి.ఇతర సీజన్లలో కోతులు కొండల్లో దొరికే పండ్లు,పలహారాలు ఆహారంగా తీసుకుంటూ, కొండల్లోనే ఉన్న జలపాతలాతో దాహం తీర్చుకుంటాయి.కానీ వేసవిలో మాత్రం కొండల్లోని జలపాతల్లో నీరు ఇంకిపోతుండడంతో అవి తాగునీటి కోసం అష్టకష్టాలు పడుతాయి.వేసవి లో సైతం తిమ్మప్ప కొండక్రింది భాగాన ఉన్న సత్యమ్మ అవ్వ గొందిలో కొద్దిగా వచ్చే జలపాతలతోనే కొండల్లో నివసించే కోతులు, చిరుత పులులు,మరి ఇతర జీవులు దాహం తీర్చుకుంటూ ఉంటాయి. మరి కొన్ని కోతులు సత్యమ్మ అవ్వ దేవాలయం ఎదురుగా ఉన్న కుళాయి దగ్గర దాహం తీర్చుకోడానికి అష్టకష్టాలు పడుతూ ఉంటాయి.ఏది ఏమైనప్పటికి వేసవికాలంలో మూగజీవులు నీటి దాహం తీర్చుకోడానికి పడుతున్న కష్టాలు వర్ణతీతం

## ఆత్మకూరు శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

### వైభవంగా స్వామి అమ్మవారి కళ్యాణం

### పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి

**ఆత్మకూరు ఫిబ్రవరి 26 నవభూమి** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు పురపాలక పరిధిలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ దాతలు బొమ్మిరెడ్డి రాఘవేంద్రారెడ్డి తారకనాథరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్ల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలతో కన్నుల పండుగగా కళ్యాణం నిర్వహించారు. ప్రధాన అర్చకులు శివయ్య స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





## చారుగుండ్ల శివ తేజ విజయ పరంపర



**అనంతపురం ఫిబ్రవరి 26 నవభూమి** బాడీ బిల్డింగ్ లో చారుగుండ్ల శివ తేజ విజయ పరంపర కొనసాగుతోంది. ఈసారి ఏకంగా 80 కే జీ ల విభాగం లో స్వర్ణం తో మొదటి స్థానము తో సత్తా చాటాడు. హైదరాబాద్ లో జరిగిన మిశ్రీ క్లాసిక్ బాడీ బిల్డింగ్ చాంపియన్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ తరుపున పాల్గొని 80 కే జీ ల విభాగంలో స్వర్ణము తో మొదటి స్థానము దక్కించుకొని విజయ కేతనం ఎగరవేసారు. అనంత పురము తరుపున బాడీ బిల్డింగ్ పోటీలలో వరుస విజయాలతో దూసుకొని వెళు న్న చారుగుండ్ల శివ తేజ ఈ నెల 28 వ తేదీన బెంగళూరు లో జరిగే మిస్టర్ ఇండియా లో సత్తా చాటుతానని అనంత పురము పేరును జాతీయ స్థాయి లో పేరు తీసుకురావడమే తన లక్ష్యమని , ఇందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నానీ తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు రాయదుర్గం మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ , టీచర్ అరుణ , వైద్య అధికారులు , నగరవాసులు హర్షం వ్యక్తము చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎ

## దుర్గాదేవీ ఆలయానికి ,పోతురాజు బాబు అన్నసమారాధనకు విరాళం

### అందజేసిన జనసేన నాయకులు రొబ్బా మహేష్



**మాడుగుల ఫిబ్రవరి 26 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక జనసేన నాయకుడు , విశాఖ జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్ జన్మదినం సందర్భంగా దుర్గాదేవీ ఆలయ గోపురం నిర్మాణానికి 10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.అలాగే మాడుగుల నుండి సాగరం వెళ్ళే రహదారిలో గల పోతురురాజు బాబు స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా అన్నసమారాధన కు 5 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ సభ్యులు , మాడుగుల జన సైనికులు , జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**బాపట్ల నవభూమి :** పట్టణంలోని రథం బజార్ సెంటర్లో ఉన్న భావనారాయణ స్వామి గుడి పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు సుమారు 50 సంవత్సరాలు గల వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటానికి గమనించి 108 అంబులెన్స్కు ఫోన్ చేయగా వారు వచ్చి పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు.పోలీసులు మహాశివరాత్రి బందోబస్తులో ఉండటంతో ఘటన స్థలానికి రావడంలో ఆలస్యం ఏర్పడిరది.

## బాపట్ల,వేమూరు,రేపల్లె స్కూళ్లకు సెలవు

**బాపట్ల - నవభూమి :** జిల్లాలోని బాపట్ల,రేపల్లె,వేమూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగును నేపథ్యంలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.పురుషోత్తం తెలిపారు.

## శివుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### రూరల్ సీఐ హరికృష్ణ



**బాపట్ల - నవభుమి :** పరమశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలని రూరల్ సీఐ హరి కృష్ణ,కర్లపాలెం ఎస్సై రవీంద్ర చెప్పారు.శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.కర్లపాలెంలో మహా శివరాత్రి సంభర్భంగా శ్రీ విష్ణు ఆదిత్య గణపతి అంబికా సహిత శ్రీగంగాగౌరి సమేత బదరీ కేదారేశ్వర స్వామి ఆలయంలో మహాన్యస పూర్వక రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు.గురువారం రాత్రికి లింగోధ్భవ అభిషేకం నిర్వహిస్తున్నట్లు పూజారులు వాసు దేవ శాస్త్రి,సూర్య ప్రసాదుశర్మ,రామ కృష్ణ సాయి,సుబ్బరామయ్య శాస్త్రి,సీతారామ శాస్త్రి తెలిపారు.పోలీసు సిబ్బంది ఖాటం రాజు,శివ ప్రసాద్,బాలాజీ,రాము ఉన్నారు.

## మహాశివరాత్రి నాడు భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు



**మాడుగుల ఫిబ్రవరి 26 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో మహ శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి.ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే శివాలయాలు భక్తుల తాకిడి కనిపించింది.మాడుగుల లో ఉబ్బలింగేశ్వర స్వామి , శ్రీ కృష్ణ భూపాలేశ్వర స్వామి , స్వర్గ లింగేశ్వర స్వామి , భీమలింగేశ్వర స్వామి , పోతురాజు బాబు స్వామి , శివగంగ , వాసవి మాత ఆలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి , స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

